క్లుప్తంగా

రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు అభినందన



రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు

బలిజిపేట: స్కూల్‌గేమ్స్ పోటీలలో జిల్లాస్థాయిలో విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన చిలకలపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు గౌరీశంకర్ సోమవారం అభినందించారు. ఇటీవల విజయనగరంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన వారిలో ఆర్.హేమంత్ (రన్నింగ్) కె.పావని (రన్నింగ్,డిస్క్‌త్రో), భానుప్రసాద్ (రన్నింగ్), జి.సౌమ్య (లాంగ్‌జంప్)లో విజేతలుగా నిలిచారని హెచ్‌ఎం తెలిపారు. హెచ్‌ఎంతో పాటు పీఈటీ ఎ.గణేష్, ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి

పార్వతీపురంటౌన్: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని నెయ్యలవీధి గ్రంథాలయంలో నిర్వహిస్తున్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఆమె సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని మంచి విజ్ఞానాన్ని సంపాదించుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, యువత జీవితంలో ఉన్నతస్థానానికి ఎదగడానికి గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని సూచిస్తూ గ్రంథాలయ వారోత్సవాల ఆవశ్యకతను వివరించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాచిపెంటలో..

పాచిపెంట: గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బద్నాన ప్రమీల అన్నారు. మండల కేంద్రంలోని గ్రంథాలయంలో సోమవారం నిర్వహించిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ... విద్యార్థులు, యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డోల బాబ్జి, ప్రముఖులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన తప్పనిసరి



బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పద్మజ

పార్వతీపురం టౌన్: బాల్యవివాహాలపై అవగాహన తప్పనిసరి అని మై చాయిస్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సభ్యురాలు పద్మజ అన్నారు. ఈ మేరకు సోమవారం పార్వతీపురం మండలం బందలుప్పి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు బాల్యవివాహాలు, ఆడపిల్లలను ఏడిపించడం, స్కూళ్లలో ర్యాగింగ్, దిశ చట్టం యాప్, హెల్ప్‌లైన్ నంబర్ల గురించి పాఠశాలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులకు చిన్న నాటిక రూపంలో ప్రతి నెలా అవగాహన కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సచివాలయ మహిళా పోలీసులు స్వాతి, సుజాత, ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ

పార్వతీపురంటౌన్: ప్రజారోగ్య కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని డీఎంహెచ్‌ఓ బి. జగన్నాథరావు అన్నారు. ఈ మేరకు జిల్లా ఆరోగ్య కార్యాలయంలో గరుగుబిల్లి మండల పీహెచ్‌సీ వైద్యసిబ్బందితో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. సచివాలయాల వారీగా ప్రగతి నివేదికలను సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందేలా సమష్టి కృషితో పనిచేయాలని సూచించారు. గర్భిణుల ఆరోగ్యసేవలకు సంబంధించి తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాన్ని వినియోగించాలని, జగనన్న ఆరోగ్య సురక్ష రిఫరల్స్‌కు చికిత్స పూర్తిస్థాయిలో జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. కిశోరీ బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు పక్కాగా జరిపి ప్రతిరోజూ ఐరన్ మాత్రలు వేయించా లని తెలిపారు. సమావేశంలో ఆర్‌బీఎస్‌కే అధికారి డాక్టర్ డి. భాస్కరరావు, డీఐఓ టి. జగన్‌మోహన్‌రావు, ఎఫ్‌డీపీ నోడల్ అధికారి ఎం. వినోద్ తదితరులున్నారు.

భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



పార్వతీపురం టౌన్ బైపాస్ కాలనీ శివాలయంలో ప్రత్యేక అలంకరణలో శివయ్య



సీతానగరం: శివాలయంలో వేకువజామున 4 గంటలకే క్యూలో ఉన్న భక్తులు



పార్వతీపురం టౌన్: వెంకంపేట గ్రామంలో పూజలందుకుంటున్న శివయ్య



పార్వతీపురం టౌన్: వైకేఎం కాలనీలో పుజలందుకుంటున్న శివయ్య



పార్వతీపురం టౌన్: పిట్టలవలస శివాలయం వద్ద బారులుతీరిన భక్తులు




పార్వతీపురం టౌన్: పిట్టలవలస ఆలయంలో కార్తీక దీపాలు వెలిగించిన మహిళలు



బలిజిపేట: గలావల్లి శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



సీతానగరం: శివుని దర్శించుకునేందుకు దారి పొడవునా సిద్ధంగా ఉన్న భక్తులు



మక్కువ: ఉమాశాంతీశ్వరాలయంలో శివలింగానికి పూజలు చేస్తున్న అర్చకుడు నారాయణరావు



మక్కువ: శివాలయం మెట్లపై దీపాలు వెలిగిస్తున్న మహిళా భక్తులు

సీతానగరం: కార్తీక మాసంలో పవిత్రమైన తొలి సోమవారం కావడంతో మండలంలోని అన్నిగ్రామాల శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వరిచేను కోతపనులు ముమ్మరంగా ఉన్నందున మహిళలు సోమవారం ఉదయాన్నే పరమశివుడిని దర్శించుకుని దినసచర్యలో పాల్గొనేందుకు సిద్ధం కావడంతో ఉదయం నుంచే ఆలయాలు కిటకిటలాడాయి.ఈ మేరకు సువర్ణముఖి నదీతీరాన ఉన్న బూర్జ శివాలయం, సీతానగరం శివాలయాల్లో ఉదయం 5 గంటల నుంచే భక్తుల సందడి నెలకొంది. అలాగే నిడగల్లు నీలకంఠేశ్వర స్వామి, మరిపివలస, గుచ్చిమి శివాలయాల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

బలిజిపేటలో..

బలిజిపేట: కార్తీక మాసం మొదటి సోమవారం శివాలయాలు కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచి ఆలయాలు శివనామస్మరణతో హోరెత్తాయి. అయ్యప్ప, భవానిమాలధారణ చేసిన వారితో ఆలయాలు కిటకిటలాడాయి. ముఖ్యంగా నారాయణపురం నీలకంఠేశ్వరస్వామి, గలావల్లి ఆలయాలలో భక్తుల తాకిడి అధికంగా ఉంది.

పార్వతీపురం టౌన్‌లో..

పార్వతీపురంటౌన్: పవిత్ర కార్తీకమాసం మొదటి సోమవారం పట్టణ వ్యాప్తంగా భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. పట్టణ సమీపంలోని అగ్రహారం కోనేరు వద్ద సందడి నెలకొంది. అతి పురాతన ఆలయాలైన పట్టణంలోని పార్వతీపరమేశ్వరుల ఆలయం, ఎస్ఎన్‌పీలోని శివాలయం, నవిరి కాలనీలో మల్లికార్జున స్వామి ఆలయం, సారికి వీధిలోని శివాలయం, బెలగాంలోని పశుపతినాథ్ బ్రహ్మసూత్ర శివాలయాలకు తెల్లవారు జామునుంచే భక్తులు పోటెత్తారు. ఓం నమః శివాయ నామస్మరణతో శివాలయాల పరిసరాలు ప్రతిధ్వనించాయి. పెద్దంఖ్యలో భక్తులు పరమేశ్వరునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కళకళలాడిన ఆలయాలు..

మక్కువ: మండలంలోని శివాలయాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. శాంతేశ్వరం గ్రామ సమీపంలోని ఉమా శాంతీశ్వరాలయం, ములక్కాయవలసలోని కాశీ విశ్వేశ్వరాలయం, మక్కువలో భ్రమరాంబిక మల్లికార్జున స్వామి, సాయి రామలింగేశ్వర ఆలయాలు, చెముడులో భీమలింగేశ్వర ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా శివుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

గతంలో కానరాని అభివృద్ధి



పార్వతీపురం పట్టణంలోని మేదరవీధి సచివాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగారావు

• ఎమ్మెల్యే అలజంగి జోగారావు

పార్వతీపురంటౌన్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలో పార్వతీపురం నియోజకవర్గ ముఖచిత్రం మారిపోయిందని, సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు పరుగులు పెడుతోందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. ఈ మేరకు సోమవారం పార్వతీపురం పట్టణంలో మేదరవీధి సచివాలయం, మండలంలోని పెద్దబొండపల్లి గ్రామ సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమం, అభివృద్ధి బోర్డులను ఈ సందర్భంగా ఆయన ఆవిష్కరించారు. ఖాజానగర్, రాణినగర్‌లలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాలు ఆవిష్కరించారు. అనంతరం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి సంబంధించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ ప్రభుత్వానికి, ప్రస్తుత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని ప్రజలకు ఈ సందర్భంగా వివరించారు. సంక్షేమం, అభివృద్ధినందించిన ప్రభుత్వానికే తోడుగా ఉంటామని, ఏపీకి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డే ఉండాలని స్థానిక ప్రజలు కార్యక్రమంలో తెలియజేశారు.

దేశానికి ఆదర్శం సీఎం జగన్‌మోహన్ రెడ్డి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయడంలో గాని, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలోగాని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో పలువురికి ఆదర్శంగా నిలిచారని చెప్పారు. జాతీయస్థాయిలో రాష్ట్ర తలసరి ఆదాయం పెంచడంలో జగనన్న సంస్కరణలు ఎంతగానో దోహదం చేశాయన్నారు. ఇలాగే సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే మరోమారు సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్‌చైర్‌పర్సన్ కొండపల్లి రుక్మిణి, వైస్‌చైర్మన్ యిండుపూరు గున్నేష్ , పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మంత్రి రవికుమార్, ఎంపీపీ మజ్జి శోభారాణి, జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, ఏఎంసీ చైర్‌పర్సన్ భాగ్యశ్రీ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొమ్మి రమేష్, పట్టణ జేసీఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాల అమలు

సీతానగరం: రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం ప్రతి ఇంటికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా పొందడంతో 2024 సార్వత్రిక ఎన్నికల్లో జగనన్నకు ఓటు వేసి రుణం తీర్చుకుంటామని ప్రజలు సంతోషంగా చెబుతున్నారు. ఈ మేరకు వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సోమవారం మండలంలోని తామరఖండిలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బి.చిట్టిరాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సచివాలయం ప్రాంగణంలో జెడ్పీటీసీ, స్థానిక పీఏ సీఎస్ చైర్మన్ ప్రభుత్వ సంక్షేమపథకాల డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. సచివాలయం నుంచి గ్రామంలో శివాలయం సెంటర్‌వరకూ నాయకులు, కార్యకర్తలతో 'ఆపు బాబు నాటకం- జగనన్నే మా నమ్మకం' నినాదాలతో ర్యాలీ చేసిన అనంతరం పార్టీ పతాకాన్ని బి.చిట్టిరాజు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వై.గౌరీశ్వరి, ఈఓపీఆర్డీ కె.కుమారవర్మ, స్థానిక నాయకులు వై శ్రీనివాసరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు, పార్టీ మండల నాయకులు, సచివాలయ ఉద్యోగులు, కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

పేదల ప్రభుత్వం మళ్లీ రావాలి

బలిజిపేట: నిరుపేదలకు అండగా ఉన్న జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం మళ్లీ రావాలని జెడ్పీటీసీ రవికుమార్ అన్నారు. ఈ మేరకు మండలంలోని మిర్తివలసలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డిపాలనలో రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలను అమలుచేస్తూ రాష్ట్రంలో సుభిక్ష పాలన అందిస్తున్న సీఎంను మళ్లీ సీఎంగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రం పారిశ్రామికాభివృద్ధిలో పరుగులు పెడుతోందన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందడంతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా సంఘం మండల అధ్యక్షుడు గంగయ్య, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, జెడ్పీటీసీ ఎ.రవికుమార్, ఏఓ భానుమూర్తి, జి.శంకర్, సచివాలయ కన్వీనర్ల సంఘం అధ్యక్షుడు శ్రీరాములునాయుడు, జి.సత్యారావు, అప్పారావు, బి.బాలాజీ, జి.కృష్ణమూర్తి, పి.నారాయణరావు, బి.కృష్ణ, ఎ.మహేష్ మాస్టారు, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



సీతానగరం: 'మా నమ్మకం నువ్వే జగన్' నినాదంతో ర్యాలీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

జగన్ మోహన్‌రెడ్డిని ఆశీర్వదించండి..

పాచిపెంట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని ఎంపీపీ బద్నాన ప్రమీల పిలుపునిచ్చారు. మండలంలోని గురివినాయుడుపేటలో సర్పంచ్ గొట్టాపు చిట్టెమ్మ అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రజలకు చేకూరిన లబ్ధిని తెలియజేసే డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, సంక్షేమం కొనసాగాలంటే జగనన్నను మరోసారి గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొట్టాపు ముత్యాలనాయుడు, జిల్లా కార్యదర్శి పాచిపెంట వీరంనాయుడు, వైస్ ఎంపీపీ రవీంద్రబాబు, పెద్దిబాబు, ధనుంజయరావు, వీరయ్య, రాము, మురళి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ ఆయనే రావాలి..

సాలూరు: ప్రజా సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్‌సీపీ నాయకులు ఆకాంక్షించారు. మున్సిపాలిటీలో గాంధీనగర్-2 సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పార్టీలకతీతంగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ, వైస్ చైర్‌పర్సన్ జర్జాపు దీప్తి, వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు,. సచివాలయ కన్వీనర్ గిరి రఘు, కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



పాచిపెంట: డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నెలాఖరు లోగా భూముల సర్వే

• డిప్యూటీ ల్యాండ్ రికార్డ్స్ సర్వే అధికారి సూర్యారావు



మాట్లాడుతున్న డిప్యూటీ ల్యాండ్ సెటిల్మెంట్ రికార్డ్స్ సర్వే అధికారి సూర్యారావు

సీతానగరం: జగనన్న 'భూ' హక్కు, 'భూ రక్ష రీసర్వే కార్యక్రమంలో భాగంగా గ్రౌండ్ ట్రూత్ సర్వే పనులు నెలాఖరులోగా పూర్తి చేయడానికి మండల సర్వేయర్, విలేజీ సర్వేయర్లు సమాయత్తం కావాలని డిప్యూటీ ల్యాండ్ రికార్డ్స్ సర్వే అధికారి సూర్యారావు కోరారు. ఈ మేరకు సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఎన్వీ రమణ అధ్యక్షతన విలేజీ సర్వేయర్లతో గ్రౌండ్ ట్రూత్ సర్వేపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 సంవత్సరాల క్రితం భూముల 'రీ'సర్వే జరిగిందని జగనన్న ప్రభుత్వంలో అసలైన రైతులకు భూములు చెందాలనే సంకల్పం, ప్రభుత్వ భూముల పరిరక్షణకు రీ సర్వే ప్రక్రియ 2020వ సంవత్సరంలో ప్రారంభించినట్లు చెప్పారు. రీ సర్వే చేయకపోవడం వల్ల క్రయవిక్రయాల సమయంలో భూతగాదాలు పెరిగిపోయాయయన్నారు. 2020లో రీ సర్వే ప్రారంభించిన సమయంలో మహమ్మారి కరోనా జాతీయ స్థాయిలో రావడం ప్రాణష్టం కలగడంతో రీసర్వే పనులు రెండు సంవత్సరాల పాటు స్తంభించిపోయాయన్నారు. అయినప్పటికీ పనులు ప్రారంభించిన నాటి నుంచి రెవెన్యూ, సర్వే శాఖల ఉన్నతాధికారుల పర్యవేక్షణలో పనులు జరుగుతున్నాయని తెలియజేశారు. భూరక్ష భూహక్కు విధానం ద్వారా ప్రతిసెంటు విస్తీర్ణాన్ని రక్షించు కోవలసిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో గ్రౌండ్ ట్రూత్ సర్వే చేయడంలో సచివాలయ సర్వేయర్లు వేగవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ శంకరరావు, గ్రామసచివాలయాల సర్వేయర్లు పాల్గొన్నారు.

జీవ కారుణ్యం పెంపొందించాలి



ఫ్లకార్డులను ప్రదర్శిస్తున్న ఆర్డీఓ హేమలత తదితరులు

పార్వతీపురం:

జీవకారుణ్యం పెంపొందించాలని ఆర్డీఓ కె.హేమలత అన్నారు. ఈ మేరకు సోమవారం ఆమె ఆర్డీఓ కార్యాలయంలో జీవ కారుణ్య సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో జీవకారుణ్యం పెంపొందించేందుకు పాఠశాల, కళాశాల స్థాయిలో దయాగుణం క్లబ్ ఏర్పాటు చేయాలని సూచించారు. కుక్కలను హింసాత్మకంగా చంపకుండా సంతాన నిరోధక కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. జీఓ 23ను అన్ని వారపు సంతల్లో అమలు చేయాలని కోరారు. సంతల పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఆక్సిటోసిన్ ఇంజక్షన్ పశువైద్యుని ధ్రువీకరణ పత్రం లేకుండా విక్రయించే మందుల షాపులపై చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. జంతుబలి జరగకుండా చూడాలన్నారు. పార్వతీపురం, బలిజిపేట వారాంతపు సంతల నుంచి పశువుల అక్రమరవాణా నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేస్తున్న వ్యక్తులు వాహనాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జీవ కారుణ్యంపై ఫ్లకార్డులను ఆమె ప్రదర్శించారు. కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖాధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ డాక్టర్‌గా ఉషారాణి

సీతానగరం: మండల కేంద్రంలోని రౌండ్‌దిక్లాక్ పీహెచ్‌సీ డాక్టర్‌గా ఉషారాణి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకూ డాక్టర్‌గా సేవలందించిన కె.శిరీష ఉన్నత వైద్యవిద్య కోసం వెళ్లడం వల్ల డాక్టర్ ఉషారాణి వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండవ డాక్టర్‌గా పావని బాధ్యతలు స్వీకరించారని చెప్పారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ ఎన్వీ రమణ, హెల్త్ సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యసేవలను వినియోగించుకోవాలి

ప్రభుత్వం గ్రామాల్లో అందిస్తున్న ఉచితవైద్య సేవలను వినియోగించుకోవాలని, ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ ఉషారాణి అన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంపై మండలంలోని కాశీపేటలో సోమవారం నిర్వహించిన ఉచితవైద్య శిబిరంలో ప్రజలనుద్దేశించి ఆమె మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల్లో వ్యాధి నిరోధక టీకాలను సకాలంలో పిల్లలతల్లులు వేయించాలని సూచించారు. అలాగే గర్భిణులు ప్రసవసమయంలో ప్రభుత్వాస్పత్రుల్లో చేరి తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉండేలా చూడాలని సిబ్బందిని కోరారు. ప్రభుత్వం అన్నిరకాల వ్యాధుల నివారణకు అవసరమైన మందులు ఆస్పత్రులకు సమకూర్చినట్లు తెలియజేశారు. కాశీపేటలో 56 మంది రోగులను తనిఖీచేసి మందులు పంపిణీ చేసినట్లు ఆమె చెప్పారు. కార్యక్రమంలో 104 సిబ్బంది, స్థానిక సర్పంచ్ టి.ధనుంజయమ్మ, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

విజ్ఞానంతో విజయాలు సాధ్యం



సమావేశంలో మాట్లాడుతున్న డీపీఆర్‌ఓ రమేష్

పార్వతీపురంటౌన్: విజ్ఞానంతో విజయాలు సాధ్యమని పార్వతీపురం మన్యం జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి(డీపీఆర్‌ఓ) లోచర్ల రమేష్ అన్నారు. ఈ మేరకు రాష్ట్ర గ్రంథాలయ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం మండలంలోని నర్సిపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పఠనం పట్ల ఆసక్తి పెంచుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల భవిష్యత్‌ను పదోతరగతి నిర్ణయిస్తుందన్నారు. ఇష్టంతో చదవాలని, అప్పుడే చదువు కష్టం కాదన్నారు. ప్రకృతి వ్యవసాయవేత్త డాక్టర్ డి.పారినాయుడు మాట్లాడుతూ ఆరోగ్యానికి ప్రకృతి వ్యవసాయం ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. రాష్ట్ర గ్రంథాలయ సంఘ ఉపాధ్యక్షుడు టి.శివకేశవరావు మాట్లాడుతూ చదివేటప్పుడు ఏకాగ్రత ఎంతో అవసరమని సూచించారు.